ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305





తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శనివారం 23 మార్చి 2024 పేజీలు 8


# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం ప్రదర్శన

## చట్టాలపై అవగాహనను పెంపొందిస్తాయని కలెక్టర్ వెల్లడి

## పాల్గొన్న జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్

నిజామాబాద్, మార్చి 22 ( ప్రజా జ్యోతి):





న్యాయ సేవాధికార సంస్థ పనితీరును వివరిస్తూ, చట్టాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు, అన్యాయాలు, మోసాలకు గురైన సందర్భాలలో న్యాయ సహాయం ఎలా పొందాలనే అంశాలను వివరిస్తూ రూపొందించిన షార్ట్ ఫిలింలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఉషామయూరి మల్టిప్లెక్స్ థియేటర్ లో ప్రదర్శించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, వివిధ వర్గాల వారు పాల్గొని ఎంతో ఆసక్తిగా షార్ట్ ఫిలిం లను తిలకించారు. చిన్నారుల పట్ల లైంగిక నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం



మిగతా 2లో..

## మహిళలు ఆత్మస్థైర్యంతో
# ముందుకుసాగాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సన్మానం

నిజామాబాద్, మార్చి 22 ( ప్రజా జ్యోతి)




మిగతా 2లో..

# పిడిగుద్దులాట

## హెూలి సందర్బంగా హున్సా గ్రామంలో జరిగే పిడిగుద్దులాటపై ప్రజా జ్యోతి ప్రత్యక కథనం

- వారం రోజుల నుంచే గుద్దులాటకు ప్రాక్టీస్ చేస్తున్న యువకులు
- రాత్రి అయితే గ్రామంలో ఇదే సందడి
- హెూలీ తర్వాత పిడిగుద్దులాటకు
- సర్వం సిద్ధం హున్సాలో ఈ నెల 25న పిడిగుద్దులాట



బోధన్, ప్రజా జ్యోతి : సాలూర మండలం హున్స గ్రామంలో హెూలీ పండుగ సందర్భంగా నిర్వహించే పిడిగుద్దులాటకు గ్రామంలోని యువకులు, పెద్దలు గత నాలుగు రోజులుగా జోరుగా "పిడిగుద్దులాటను" ప్రాక్టీసు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగే కామదహనం అనంతరం సోమవారం సాయంత్రం 5 గంటలకు ఈ పిడిగుద్దులాట కొనసాగనుంది. దాంతో ఇప్పటి నుంచే ప్రాక్టీసు చేయడంలో గ్రామ యువకులు నిమగ్నమయ్యారు. పిడి 'గుద్దులాట'నే ఆనవాయితీ.. హెూలీ సందర్భంగా రంగులు చల్లుకొని,

మిగతా 2లో..

## బీజేపీ కాంగ్రెస్ ఉచ్చులో చిక్కొద్దు
# దొంగ హామీలను నమ్మొద్దు

- నిజమైన కాంగ్రెస్ వైఎస్ఆర్ మరణంతోనే పోయింది ఇప్పుడున్నది తెలుగు కాంగ్రెస్
- మోడీ చరిష్మా తెలంగాణ రాష్ట్రంలో పనిచేయదు
- ఎంపీ అరవింద్ గత ఐదేళ్లలో చేసిందేమిలేదు
- తాము తయారుచేసిన నాయకులకే బీజేపీ, కాంగ్రేస్ లు ఎంపీ టిక్కెట్లు ఇస్తుంది
- బీజేపీ, కాంగ్రేస్ లు కుమ్మక్కై కవితను జైలుకు పంపారు

నిజామాబాద్, మార్చి 22 ( ప్రజా జ్యోతి)



రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిజమైన కాంగ్రెస్ పార్టీ కాదని వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతమైందని రాష్ట్ర ఆర్టీసీ సంస్థ మాజీ చైర్మన్,నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం బారాస జిల్లా కార్యాలయంలో విలేకరులతో చిట్ చాట్ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ కేవలం ఎన్నికల కోసమే

మిగతా 2లో..

# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

(మొదటిపేజీ తరువాయి..)
మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పురుష ఉద్యోగులకు ఏమాత్రం తక్కువ కాకుండా మహిళా ఉద్యోగులు సైతం సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని టీఎన్జీవోఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించి, ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సన్మానానికి మహిళా ఉద్యోగులు నూటికి నూరు శాతం అర్హులని, మహిళా ఉద్యోగులు విధులను నిర్వర్తిస్తూనే, మరోపక్క ఇంటి పనులు, కుటుంబ బాధ్యతలను కూడా చక్కబెడుతున్నారని, మొత్తంగా చూస్తే 360 డిగ్రీల కోణంలో నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అయితే మహిళలు తమ ఇంటిని చక్కదిద్దినట్లే సమాజ మార్పునకు కూడా దోహదపడాలని కలెక్టర్ హితవు పలికారు. ఇంకనూ సమాజంలో అక్కడక్కడా మహిళల పట్ల ఒకింత వివక్ష కనిపిస్తుందని, ఇది దూరం కావాలంటే మహిళలే క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి తల్లి తమ పిల్లలను ఆడ, మగ అనే భేదం లేకుండా సమాన దృక్పథంతో సమ ప్రాధాన్యత చూపాలని హితవు పలికారు. దీనివల్ల బాలికలు కూడా ధైర్యంగా ముందుకు సాగేందుకు అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. అంతేకాకుండా సమ భావన వల్ల పురుషులు కూడా సమాజంలో మహిళల పట్ల గౌరవ భావం కలిగి ఉంటారని అన్నారు. చిన్ననాటి నుండే బాలికలలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ, వారిని మానసికంగా దృఢత్వం కలిగి ఉండేలా తల్లిదండ్రులు తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. మహిళల రక్షణ, భద్రతా కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. మహిళా ఉద్యోగులకు కూడా ప్రత్యేకంగా కొన్ని సదుపాయాలూ కల్పించబడ్డాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యాలయాలలో, పని ప్రదేశాలలో ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, మహిళల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్, కార్యదర్శి ఎం.నాగరాజు, జిల్లా సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి శేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, మహిళా ఉద్యోగులు, టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తిచేసిన వారికీ సర్టిఫికెట్లు

**నిజామాబాద్, మార్చి 22( ప్రజా జ్యోతి )**
విశ్వహిందూ పరిషత్ విశ్వ హిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజు కుట్టు శిక్షణ మొదటి బ్యాచ్ పూర్తి అయినా సందర్భంగా వీరికి విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ లు ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో క్షేత్ర సంఘటన మంత్రి శ్రీ సత్యం జీ, ,ప్రాంత సహ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి , ప్రాంత ధర్మ ప్రసార ప్రముఖ్ వెంకటేశ్వర్ జాదవ్ , విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ , జిల్లా అధ్యక్షులు దినేష్ ఠాకూర్,జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ ఆనంద్, అజ్జ శ్రీనివాస్ ,జిల్లా సహ కార్యదర్శి దాత్రిక రమేష్ , లక్కీ శ్రీధర్, శివ చరణ్, రామ్ చటర్జీ,విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి..)
కింద అమలయ్యే కఠిన శిక్షలు, బాధితులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఏ విధంగా సహాయం పొందవచ్చు అనే అంశాలతో కూడిన షార్ట్ ఫిలిం అందరినీ ఆలోచింపజేసింది. అదేవిధంగా సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మానసిక రుగ్మతలకు సరైన చికిత్స చేయించకుండా మూఢ నమ్మకాలతో ముడిపెట్టడం, బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత తదితర అంశాలను ఎంతో అర్ధవంతంగా స్పృశిస్తూ సీత కథ, వల, ముందడుగు, గెలుపు, మలుపు, మనో వ్యాధి, జోజో పాపాయి శీర్షికలతో రూపొందించిన తక్కువ నిడివి కలిగిన ఫిలింలు అయినప్పటికీ ఆలోచింపజేశాయి. ముఖ్యంగా పై సందర్భాలలో అన్యాయాలు, మోసాలకు గురయ్యే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందిస్తున్న సేవల గురించి అర్థమయ్యే రీతిలో షార్ట్ ఫిలింల ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సామాజిక స్పృహతో వివిధ వర్గాల వారిని చైతన్యపరిచేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని అభినందించారు. ఇదే కోవలో ఆయా చట్టాల పట్ల, నేటి సమాజంలో పెచ్చుమీరిన సైబర్ నేరాలు, చిన్నారులపై లైంగిక దాడులు వంటి వాటి గురించి ప్రజలను జాగృతపర్చేందుకు, సహాయం పొందే మార్గాల గురించి షార్ట్ ఫిలింల ద్వారా వివరించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. నేరాల నియంత్రణ దిశగా, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో రూపొందించిన ఈ షార్ట్ ఫిలింలను ప్రజలందరికి చేరేవిధంగా పబ్లిక్ డొమైన్ లో పెట్టడమే కాకుండా అన్ని థియేటర్లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ, న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిలిం ప్రదర్శనను రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లాంఛనంగా ప్రారంభించగా, ప్రాంతీయ స్థాయిలో మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలోనే వీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ, అన్యాయాలకు గురైన సందర్భాలలో బాధితులు మనోధైర్యం కోల్పోకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఏ మేరకు సహాయం పొందవచ్చు అనే అంశాలను తెలియజేస్తూ రూపొందించిన షార్ట్ ఫిలింలు అవగాహన పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

వీటి నిర్మాణానికి సహకరించిన వారందరికీ డీఎస్ఎల్ఏ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేటి సమాజంలో డిజిటల్ నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా షార్ట్ ఫిలిం రూపొందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. బాలలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలను చక్కగా వివరించారని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపోహలను దూరం చేసుకుని అవగాహన ఏర్పర్చుకునేందుకు ఇలాంటి షార్ట్ ఫిలింలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి పద్మావతి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ చైతన్య రెడ్డి, షార్ట్ ఫిలింలకు దర్శకత్వం వహించిన సాయిప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిడిగుద్దులాట

(మొదటిపేజీ తరువాయి..)
పూసుకోవడం సాంప్రదాయం కానీ.. ఈ గ్రామంలో మాత్రం రంగులు పూసుకోవడమే కాదు. ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయంగా పిడి'గుద్దులాట'ను తరతరాల నుంచి గ్రామస్థులు కొనసాగిస్తున్నారు. గతంలో హెలీ పండగ సందర్భంగా గ్రామంలో గతంలో మహారాష్ట్ర నాట్య కళాకారులచే కచేరీలు, నాటకాలు ప్రదర్శించడంతో జనం రద్దీ కనిపించేది. తమ బంధువులను ఆహ్వానించి రెండు రోజుల పాటు పండగ ఘనంగా నిర్వహించుకుంటారు. కానీ రానురానూ మహారాష్ట్ర కళాకారుల నాటక ప్రదర్శనలు నిలిచిపోయాయి దాంతో సందడి తగ్గినట్టయింది. పండగ సందర్భంగా గ్రామంలో జాతర రెండు రోజుల పాటు ఉంటుంది. గ్రామం నడిబొడ్డున నిర్వహించే ఈ పిడిగుద్దులాట గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాంతో మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి జనం ఈ ఆటను తిలకించేందుకు తరలివచ్చేవారు. ప్రస్తుతం సమీప గ్రామాల ప్రజలు ఎప్పటిలాగే ఈ ఆటకోసం వస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఒకరికొకరు కొట్టుకుంటూ ఆడే ఈ పిడిగుద్దులాట... నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో గ్రామంలో గతంలో ఈ ఆటలో పాల్గొనే వారే పిడిగు ద్దులాటలో తలపడుతు న్నారు. కానీ హింసను ప్రేరేపించేలా ఈ ఆట నిషేదించాలని గతంలో ఎందరో పోలీసు అధికారులు ఆంక్షలు విధించారు. కానీ గ్రామస్తులు ఈ ఆట తమ సాంప్రదాయమని ఆడి తీరుతామని పోలీసు వివరించడంతో అధికారులకు పోలీసులు సమయం కుదించి ఆట నిర్వహిం చడానికి అనుమతులిచ్చారు. విద్యా వంతులు, ఉన్నత విద్యను అభ్య సించే యువకులు ఈ ఆటకు దూరం ఉంటున్న ప్రధానంగా వ్యవసాయ కూలీలు, వద్దులు, నడివయస్కులు ఈ ఆట ఆడడా నికి ఆసక్తి చూపడం గమనార్హం. దాంతో ఈ ఆట పాత తరం వారితోనే కొనసాగుతుందని, యువకుల ఆసక్తిని బట్టి భవిష్యత్తులో ఈ ఆట మనుగడ ఆధారపడి ఉందని మరికొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు సాధించిన ఈ పిడిగుద్దులాటను వదలమని. ప్రతి సంవత్సరంలాగే ఈ పిడిగుద్దులాటలో తాము పాల్గొంటామని కొంతమంది యువకులు పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు ఉన్న దర్జాగా కొట్టుకోవడం అనేది హూన్న గ్రామస్తులకే సాధ్యం.

### ఆనవాయితీ కొనసాగేనా..?

తరతరాల నుంచి సాంప్రదాయం పేరుతో ఒకరినొకరు కొట్టుకుంటూ ఆడే ఈ ఆట పిడుగుద్దులాట నీటి శాస్త్ర సాంకేతికంలో కూడా ప్రాచీన ఆటలకు ప్రాధాన్యతమిస్తూ ఒకరినొకరు కొట్టుకుంటున్నారు హింసకు ప్రేరణ ఇచ్చే ఈ ఆట నిషేధించాలని గతంలో అనేకమంది పోలీస్ అధికారులు ప్రయత్నించినప్పటికీ గ్రామస్తులు దానికి విరుద్ధంగా ఆట నిర్వహించారు.పోలీసు అధికారులు కూడా చేసేదేమీ లేక ఆట సమయాన్ని కుదించారు విద్యావంతులు ఈ ఆటకు దూరంగా ఉన్నప్పటికీ గ్రామంలో వ్యవసాయ కూలీలు నడి వయసు వారు ఈ ఆటను కొనసాగిస్తున్నారు తమ గ్రామానికి పేరు తీసుకొచ్చిన గుద్దులపిడి ఆటను నిర్వహిస్తామని ఇప్పటికీ గ్రామస్తులు చెబుతున్నారు.

## బీజేపీ కాంగ్రెస్ ఉచ్చులో చిక్కోద్దు
# దొంగ హామీలను నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి..)
ఎంపీ అరవింద్ మరోసారి బాండ్ పేపర్ పేరిట డ్రామాలాడుతున్నాడని, సొంత ఖర్చుతో నిజాం షుగర్ ఫ్యాక్టరీలని తెరిపిస్తానని అబద్ధపు మాటలు చెబుతున్నాడన్నారు. గతంలో పసుపు బోర్డు పేరు మీద బాండ్ పేపర్ రాసి ఐదేళ్లు కాలం వెల్లడిసడన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితులలో బిఆర్ఎస్ పార్టీకి ఐదు నుండి ఏడు సీట్లు గెలుచుకుంటే పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకగా మారుతామన్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే ప్రకటన చేయించాడని కానీ ఇప్పటివరకు పసుపు బోర్డు ఎక్కడ పెట్టాలో తెలుసుకోలేక బాండ్ పేపర్ల నాటకం ఆడుతున్నారన్నారు. దేశంలో మోడీ చరిష్మా ఉన్నా గానీ రాష్ట్రంలో మాత్రం ఎక్కడా లేదని,ఉంటే గత ఎన్నికలలో పోటీచేసిన బండి సంజయ్, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్ లు ఎందుకు ఓడిపోయారన్నారు. తనకు నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,



కేటీఆర్,హరీష్ రావులకు ధన్యవాదములు తెలిపారు. తాను బోధన్ బీదర్ రైల్వే లైన్ మనోహర బాద్ నుంచి ముదే?డ్ వరకు రైల్వే డబల్ లైన్, షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపించుట వంటి హామీలతో ఎన్నికల్లో పోటీకి దిగుతున్నట్లు చెప్పారు. నాటి కాలంలో పసుపు పంటకు గిట్టుబాటు ధర వచ్చి రైతులు సంతోషించే వారిని కానీ నేడు గిట్టుబాటు ధర రాక పసుపు పంటను తక్కువ మంది రైతులు పండిస్తున్నారన్నారు. రాజకీయాలలో తనకు అపార అనుభవం ఉన్నదని సర్పంచిగా ప్రస్థానం మొదలుపెట్టి ఎంపీపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గ ఒకసారి ఆర్టీసీ చైర్మన్గ పనిచేసిన అనుభవంతో మీ ముందుకు వస్తున్నానని జిల్లాకు సుపరిచితుడైన తనకు కోరుట్ల, మెట్పల్లి,జగిత్యాల తదితర ప్రాంతాల్లో సత్సంబంధాలు ఉన్నాయని నాయకుల కార్యకర్తల అండదండలతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## నష్టపోయిన పంటల పరిశీలిస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్



**బోధన్ మార్చ్ 22 ( ప్రజా జ్యోతి )**
ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటను ఎంపీ అరవింద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఓ ప్రణాళిక లేకుండా ఎన్నికల్లో వివిధ పథకాలు ప్రవేశ పెట్టడం తప్ప వాటి వల్ల ఎవరికి లబ్ది చేకూరింది లేదని అవి సరైన పద్ధతిలో అమలు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని అన్నారు.గత ప్రభుత్వం అయిన ఇపుడున్న ప్రస్తుత ప్రభుత్వం అయిన రైతుల సమస్యలను పరిష్కారం చెయ్యడంలో విఫలమయ్యా యని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్ట పరిహా రం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మెడపటి ప్రకాష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్,రెంజల్ zptc మేక విజయ సంతోష్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, bjym కో కన్వీనర్ సుర కిరణ్, తదితర మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన డిసిసిబి చైర్మన్ ను కలిసిన బోధన్ నాయకులు



బోధన్. మార్చి 22 ( ప్రజా జ్యోతి )
శుక్రవారం రోజునిజామాబాద్ జిల్లా డీసీసీబీ నూతన చైర్మన్ గా ఎన్నుకోబడిన శ్రీ కుంట రమేష్ రెడ్డి గార్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఉమ్మడి బోధన్ మండల కాంగ్రెస్ నాయకులు బోధన్ మాజీ ఎంపీపీ గంగ శంకర్ బోధన్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు సాలు రా సొసైటీ చైర్మన్ అల్లి జనార్ధన్ సాలూరు మండల అధ్యక్షులు మందర్న రవి తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్నులను తప్పనిసరిగా చెల్లించాలి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 22 :**



గ్రామాలలోని ఇంటి పన్నులను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటి పన్నుల వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమ నిర్వహించారు. ఇంటి పనులను చెల్లించినట్లయితే గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా దోదపడతాయన్నారు. స్పెషల్ డ్రైవ్ లో ఇంటి పనులను వసూలు చేయగా 18 వేల421 రూపాయల వరకు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు శ్రీకాంత్, రాజు, సునీల్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, కారోబార్ శంకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆటో మోటారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కు విప్లవ జోహార్లు!!

**బోధన్. మార్చ్ 22( ప్రజా జ్యోతి )**
ఆటో మోటారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర నాయకులు, ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వి. కిరణ్ కు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద IFTU ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ వి.కిరణ్ నిజామాబాద్ జిల్లా సారంగాపూర్ గ్రామవాసి అని, ఆయన హైదరాబాద్ నగరంలో ఆటో కార్మికుడిగా జీవనం కొనసాగిస్తూ ఆటో కార్మికులు అందర్నీ ఐ ఎఫ్ టీ యూ జెండా కింద ఐక్యం చేసి ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ స్థాపించారని ఆటో కార్మికుల సమస్యల పైన అనేక పోరాటాలను చేశారని, తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీల పాత్రను పోషించారని, జైలు జీవితం కూడా గడిపారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు



బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే,తర్వాత ఆటో కార్మికులు ఎదుర్కొన్న సమస్యల పైన ఉద్యమాన్ని నిర్మించిన దానిలో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పడాల శంకర్, పి ఓ డబ్ల్యు పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, యం. శాంతా బాయి, ఐ ఎఫ్ టి యు నాయకులు ఈర్షద్ పాషా, కాజా, సబ్జార్, నవీన్, శ్రీను, రాము, గంగాధర్, నజీర్, సాజిద్ మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వి.కిరణ్ కు విప్లవ నివాళి అర్పించిన ఇఫ్ట్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 22:**
ఇఫ్ట్ రాష్ట్ర నాయకులు, ప్రోగ్రెసివ్ ఆటో & మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వడ్లకొండ కిరణ్ చిత్రపటానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్ట్ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్. ఆర్ భవన్, కోటగల్లిలో పూలమాలలతో విప్లవ నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తెన్న ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ... కామ్రేడ్ వి.కిరణ్ క్యాన్సర్ వ్యాధితో నిన్న మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లో అమరులయ్యాడన్నారు. కామ్రేడ్ కిరణ్ మరణం కార్మిక వర్గానికి, ముఖ్యంగా ఆటో కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. కామ్రేడ్ కిరణ్ అనేక కార్మిక ఉద్యమాలలో, ప్రజా ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడన్నారు. ముఖ్యంగా ఆటోరంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ హైదరాబాద్ ఆటోరంగ కార్మికులతో పాటు, రాష్ట్రవ్యాప్త ఆటో రంగ కార్మికులకు అండగా నిలిచాడన్నారు. కామ్రేడ్ కిరణ్ క్యాన్సర్ వ్యాధితో అర్ధాంతరంగా మృతి చెందటం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ



సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ కిరణ్ దోపిడీ పీడనలు లేని, సమసమాజ నిర్మాణం కోసం కలలు కన్నాడని, అందుకోసం జరిగే ఉద్యమాలలో తన చివరి శ్వాస వరకు పాల్గొన్నాడని అన్నారు. కామ్రేడ్ కిరణ్ ఆశయ సాధన కోసం పోరాడడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సాయగౌడ్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, పి.సాయరెడ్డి, టి.విటల్, చరణ్, పీవైఎల్ నాయకులు మోహన్ పిఓడబ్ల్యు నాయకులు లలిత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కిరణ్ మృతి విప్లవ కార్మికోద్యమానికి తీరని లోటు

**సిరికొండ, మార్చ్ 22 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
భారతకార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) రాష్ట్ర నాయకులు, తెలంగాణ ప్రగతిశీల ఆటోవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, మాస్ లైన్ (ప్రజాపంథా) హైదరాబాద్ సిటీ నాయకులు కామ్రేడ్ వి.కిరణ్ మృతి విప్లవ కార్మికోద్యమానికి తీరని లోటని, బలమైన విప్లవకార్మికోద్యమ నిర్మాణమే కామ్రేడ్ కిరణ్ కు నిజమైన నివాళని, భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో వి. కిరణ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతు.... వి. కిరణ్ నీటిలో చేపల మాదిరి ప్రజల్లో, ముఖ్యంగా కార్మికరంగంలో కలసిపోయారు అన్నారు. ఆటోవర్కర్స్ యూనియన్ లో చురకైనా పాత్ర పోషించారని అన్నారు. ప్లవొద్యమనిర్మాణంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో,ఆర్టీసీ కార్మికుల పోరాటంలో చాలా చురుకైనా మిలిటెంట్ పాత్ర పోశించారని అన్నారు. కామ్రేడ్ వి. కిరణ్ క్యాన్సర్ మహమ్మారికి బలి అయ్యాడని, ఆటోకార్మికుల స్నేహశీలిగా ఉండే ప్రజానాయకుడు అన్నారు. బలమైన విప్లవ కార్మికొద్యమ నిర్మాణము ధ్వారా మాత్రమే కామ్రేడ్ వి.కిరణ్ ఆశయాలు నెరవేర్చగలుగుతాం అని, ఆయనకు నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ,ఐఎఫ్టియు, ఏఐపీకేఎస్,ఏఐపీకేఎంఎస్ డివిజన్,మండల నాయకులు ఆర్.దామోదర్, ఎం.లింబాద్రి, ఈ. రమేష్, బి. సర్పంచ్ సాయిలు, ఎం. పండరి, కె.కాశరాం, కె.ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



## మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రుణపడి ఉంటాం



**సిరికొండ, మార్చ్ 22 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో, తెలంగాణ మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి హేమంత్ కుమార్ శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ మాల కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షుడు ములుగు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి లక్కం సురేష్, తలారి సుమన్, సుంకరి రాకేష్, మాద హరీష్, క్యారం నిఖిల్, తలారి గంగారం పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**సిరికొండ, మార్చ్ 22 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
జీవావరణానికి నీటి ధార ప్రాణధారమని, జల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య తెలిపారు.శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది చేత నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.... నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడ లేదని,ప్రకృతి వనరుల, పర్యావరణం యొక్క అసమతుల్యతే ప్రస్తుత నీటి ఏద్దడికి ప్రధాన కారణమని తెలిపారు. ప్రకృతిని పరిరక్షించడం, కాలుష్య కారకాలను నిర్మూలించడం లో మానవులు క్రీయాశీలక పాత్ర పోషించడం ద్వారానే సమస్త జీవకోటి మనుగడకు దోహదమౌతుం దన్నారు. భవిష్యత్ తరాలకు కరువు కాటకాలు లేని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరు ముందుండలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు పై దాడి... బాటిళ్లు స్వాధీనం

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 22 : అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యం బెల్టుషాపులపై దాడి చేసినట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండల కేంద్రంలోని కిరాణా షాపులో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న దానిపై దాడి చేసి మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు బెల్ట్ షాప్ పై దాడి చేయగా 18 బాటిలను స్వాధీనం చేసుకొని, నగదు 4422 రూపాయలను నాలుగు లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కొండ శేఖర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా మద్యాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# జర్నలిస్టులపై కాంగ్రెస్ నాయకుడి దౌర్జన్యం

## అక్రమఇసుక రవాణా ఫోటో తీసినందుకు దాడులు.

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.



**కోటగిరి, మార్చి 22, ప్రజా జ్యోతి.**
అధికార కాంగ్రెస్ పార్టీ పేరురుచెప్పుకుని పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకుడు చేస్తున్న ఇసుక అక్రమ రవాణా కు చెందిన ఇసుక ట్రాక్టర్ ఫోటోలు, వీడియోలు తీస్తున్న జర్నలిస్ట్ ల పైన నాయకుడు దౌర్జన్యానికి పాల్పడ్డాడు. పోతంగాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు పార్టీ పెద్దల పేర్లు చెప్పుకొని అక్రమ దందాలకు తెరలేపి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించటమే కాకుండా బాన్సువాడ నియోజకవర్గ స్థాయి లీడర్లు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని మరచి పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తుండటం గమనార్హం. ఓవైపు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోతంగల్ మండలంలోని అక్రమ ఇసుక మాఫియా కు తెరలేపుతున్న కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు ప్రజల్లో పార్టీ పై వ్యతిరేకత పెరిగేలా చేస్తుంది. ఉమ్మడి కోటగిరి మండలానికి చెందిన కొందరు రిపోర్టర్లు గురువారం పోతంగల్ మంజీరా తీరం నుండి అక్రమంగా ఇసుక రవనాకు పల్పడుతున్న ట్రాక్టర్ల ఫోటోలు తీయగా ఆ ట్రాక్టర్ యజమాని అయిన సదరు కాంగ్రెస్ నాయకుడు రిపోర్టర్ల పై దాడిచేసి దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఫోటోలు తీస్తున్న రిపోర్టర్ల ఫోన్లు లాక్కొని తమ ట్రాక్టర్ ఫోటోలు తీస్తే రిపోర్టర్లను చంపి పారేస్తానని బెదిరించడం పై ఉమ్మడి కోటగిరి మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. సదరు కాంగ్రెస్ నాయకుడి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఈనాడు సాయిలు, మన తెలంగాణ సుదీప్,కే సిక్స్ శ్రీనివాసరావు, మెగా విజన్ రాము, ఆంధ్రప్రభ పెంటయ్య, దిశ శ్రీకాంత్, వెలుగు కృష్ణ, ప్రజా జ్యోతి నర్సింలు, ప్రభ సాయిలు, తెలంగాణ ప్రభ సైదయ్య, వందేమాతరం న్యూస్ రాజు, మీడియా టుడే రాజు, జనం న్యూస్ సమీర్,వాస్తవ నేస్తం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యంగా సమస్యను పరిష్కారం చేసుకోవాలి

.... ఎంపీ అరవింద్



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 22 :**
హిందు వాహిని ధ్వజస్తంభం, గద్ద ఏర్పాటుపై సామరస్యంగా సమస్యను పరిష్కారం చేసుకోవాలి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని నీల గ్రామాన్ని ఎంపీ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్నటువంటి హిందూ వాహిని ధ్వజస్తంభం ఏర్పాటుపై స్థానిక వైస్ ఎంపీపీ యోగేష్ సమస్యను తెలుపగా దానిని సామరస్యంగా పరిష్కారం చేసుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలోని ముదిరాజ్ కమ్యూనిటీ, యాదవ కమ్యూనిటీ మరియు ఇతర కులాల సంఘ సభ్యులు ఎంపీకి కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలని పత్రాలు అందజేశారు. నీళ్ల గ్రామానికి చెందిన రామాలయం భూముల 70 ఎకరాలకు పైగా వాటిని మహారాష్ట్రలో ఉన్న భూములను ఆలయానికి అప్పజెప్పే విషయంలో త్వరగా సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జెడ్పిటిసి మేక విజయ, ఎంపీపీ లోలపు రజిని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ మండల అధ్యక్షుడు గోపికృష్ణ, జిల్లా, మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చట్టాలపై స్కీన్ ద్వారా అవగాహన కళాజాత

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 22 :**
నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలపై అరికట్టేందుకై చట్టాలపై అవగాహన కలిపేందుకు స్క్రీన్ ద్వారా తెలపడం జరిగిందని బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బేటి పడావో- బేటి బచావో కార్యక్రమంలోని భాగంగా, మహిళలకు చిన్నారులకు కిశోర బాలికలకు చట్టాలపై అవగాహన కలిపేందుకు స్క్రీన్ కళాజాత కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు పై జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు చట్టాలను తీసుకురావడం జరిగిందని వాటిని వినియోగించుకోవాలన్నారు. 1098,100,181,122 మరియు ఇతర టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను తెలిపితే ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, మహిళలపై అత్యాచారాలు ఇటువంటి వాటిని ప్రజలకు తెలిపేందుకే కళాజాత ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కౌన్సిలర్ జముర, స్వప్న, జోష్ణ, పుష్ప, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సెమినార్ పోగ్రామ్

**ముప్కాల్, మార్చి 22, ప్రజా జ్యోతి :**
పిల్లల పెంపకం-ఒక కళ' అనే అంశంపై ముప్కాల్ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ జీవి.కుమార్ మాట్లాడుతూ పిల్లలను కన్నా ప్రతి తల్లిదండ్రులకు వారి వారి పిల్లలపై ఏదో ఒక కళ వుండడం సహజమన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు 'పిల్లల పెంపకం-ఒక కళ' అనే అంశాలపై పలు విషయాలను సంపూర్ణంగా వివరించారు. అదేవిధంగా మరొక ముఖ్య వక్త, కృష్ణవేణి ఉన్నత పాఠశాల జోనల్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి సైతం మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన అనాతి కాలంలోనే విద్యార్థుల సంఖ్యను పెంపొందించుకొని, విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. లివచ్చే విద్యాసంవత్సరం 9వ తరగతి ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఇట్టి సెమినార్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కృష్ణవేణి ఉన్నత పాఠశాల జోనల్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, వేల్పూర్ కేటీఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్లు ధర్మపురి, నర్సయ్య, రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అన్వేష్ రెడ్డిని సన్మనించినా కాంగ్రెస్ నాయకులు

**ముప్కాల్, మార్చి 22, ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డిని శుక్రవారం రోజు ఉదయం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు.. కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా రైతు నాయకులు ఏలేటి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



## ఈరవత్రి అనిల్ ను సన్మానించిన పద్మశాలి లు



**ముప్కాల్, మార్చి 22, ప్రజా జ్యోతి :**
బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, పద్మశాలి ముద్దుబిడ్డ ఈరవత్రి అనిల్ కు తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ (మైనింగ్) కార్పొరేషన్ ఛైర్మన్ పదవి రావడంతో శుక్రవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ముప్కాల్ పద్మశాలి సంఘం ప్రతినిధులు..ఆయనను కలిసిన వారిలో పద్మశాలి సంఘ పెద్దలు చిల్క గోపాల్, బోగ వెంకటరమణ, పెంటు గంగాధర్, దాసరి నరేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్సైని సన్మానించిన హనుమాన్ స్వాములు...



**రుద్రూర్, మార్చ్ 22 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల పరిధిలో పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జి. అప్పారావును శుక్రవారం హనుమాన్ స్వాములు శాలువ, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైను సన్మానించిన వారిలో మల్లేష్ (గురుస్వామి), దమ్మ సాయి స్వామి, తెల్ల రవిస్వామి, గోపి స్వామి, ఉప్పు రవిస్వామి తదితరులు ఉన్నారు.

# రానున్న విద్యా సంవత్సరం అందరం కష్టపడాలి



**ముప్కాల్, మార్చి 22, ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి బాల్కొండ మండల శాఖల సమావేశము శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏప్రిల్ మాసంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు.రానున్న విద్యా సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగినది.ఈ సమావేశంలో బాల్కొండ అధ్యక్ష కార్యదర్శులు మగ్గిడి రాజేందర్, రాజ్యలక్ష్మి, ముప్కాల్ మండల అధ్యక్షులు సుంకం రవికుమార్ మెండోరా మండల అధ్యక్షురాలు రమాదేవి, జ్యోతి విజయానంద్, హనుమాన్లు, రుద్రమదుసూదన్, ప్రవీణ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నీటి పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లొద్దు

ఎస్ఐ భాస్కరా చారి..



**ముప్కాల్, మార్చి 22, ప్రజా జ్యోతి :**
హోలీ పండుగ సందర్భంగా యువకులు, పిల్లలు సమన్వయం పాటించాలని ముప్కాల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ భాస్కరా చారి శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలంలోని ఆయా గ్రామాలలో హోలీ పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.హోలీ పండుగ వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పిల్లలు గ్రామ చెరువుల వద్దకు, యువకులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.యువత మద్యం మత్తులో నీటి పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.ఇట్టి విషయాన్ని యువకులు గ్రహించాలని సూచించారు.